ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 8
విజయనగరం పార్వతీపురం మన్యం

విజయనగరం జిల్లా మన్యం జిల్లా

## ప్రభుత్వ కళాశాలల్లో మన్యం జిల్లా ఫస్ట్

- ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు
- జనరల్ విభాగంలో పార్వతీపురం మన్యానికి 6, 7వ స్థానాలు
- విజయనగరం జిల్లాకు 12, 13 స్థానాలు

బి.జయేంద్రనాయుడు
ఎంపిసి, 990 మార్కులు

ప్రహర్షిణి
బైపిసి, 985 మార్కులు

బర్ల లలిత
బైపిసి, 989 మార్కులు

బంటి రాకేష్
ఎంపిసి, 979 మార్కులు

ప్రజాశక్తి పార్వతీపురం రూరల్, విజయనగరం టౌన్

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మన్యం జిల్లా విద్యార్థులు అద్వితీయ ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా, అన్ని మేనేజ్మెంట్ కళాశాలల ఫలితాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో ఆరో స్థానం, ద్వితీయ సంవత్సరం ఏడో స్థానం సాధించి, జిల్లా పేరును పతాక స్థాయిలో నిలిపారు. జిల్లాలో ప్రథమ ఇంటర్‌కు 8315 విద్యార్థులు హాజరు కాగా, 6582 మంది ఉత్తీర్ణులై 79శాతం ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం 8318 విద్యార్థులకు గాను 7065 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 84.9 శాతం నమోదు (మిగతా..3లో)

## మే 20న దేశవ్యాప్త సమ్మె

### విజయవంతం చేయాలి : సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - పార్వతీపురం

మే నెల 20న దేశ వ్యాప్తంగా జరుగనున్న సమ్మెని జయప్రదం చేయాలను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి జిల్లా సమావేశం లో ఆమె మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాలని, మేడే దినోత్సవాన్ని పోరాట స్ఫూర్తి కలిగి ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న 44 లేబర్ కోడ్లను రద్దుచేసి 4లేబర్ కోడ్ లుగా మార్పు తీసుకురావడం కార్మికుల మేడకు తాడు లాంటిదన్నారు. దీని ద్వారా కార్మికులు వేతనాలను బేరమాడే శక్తిని, నిరసన తెలిపే హక్కులను కోల్పోతారని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చబడతారని అన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర పద్ధతుల్లో విరివిగా ప్రసారం చేసి మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్నసమ్మెలో కార్మిక వర్గం యావత్తు పాల్గొని జయప్రదం చేయడానికి నాయకత్వం కృషి చేయాలని అన్నారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన (మిగతా..3లో)

మాట్లాడుతున్న తమ్మినేని సూర్యనారాయణ

## గిరిజనులకు అన్యాయం చేస్తే ఊరుకోం

### సిపిఎం విజయనగరం జిల్లా కార్యదర్శి తమ్మినేని

ప్రజాశక్తి-కొత్తవలస

రెల్లి రెవెన్యూ పరిధిలోని అప్పన్నదొరపాలెం గిరిజనులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని సిపిఎం విజయనగరం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని రెల్లి, అప్పన్నదొరపాలెం ప్రాంతాల్లో పర్యటించి, గిరిజనులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 సంవత్సరంలో గిరిజన యూనివర్సిటీ కోసం ప్రభుత్వం భూ సేకరణ చేపట్టిందని, కానీ గిరిజనులకు ఇస్తామన్న రాయితీలు ఏవీ ఇవ్వకుండా కాలయాపన చేసిందని తెలిపారు. యూనివర్సిటీ వేరే ప్రాంతానికి తరలిపోయి ందని, అందులో 526 ఎకరాలను గ్రేహౌండ్స్ కోసం బదలాయించడాన్ని తప్పుబట్టారు. గిరిజనులకు తెలియకుండా రికార్డులను ట్యాంపరింగ్ చేసి భూ బదలాయింపునకు రెవెన్యూ అధికారులు సిద్ధపడుతున్నారని ధ్వజమెత్తారు. గిరిజన చట్టాలు అమలు చేయకుండా, గిరిజనులకు ఎటువంటి హామీ ఇవ్వకుండా గ్రేహౌండ్స్‌కు భూములు అప్పగించడానికి రెవెన్యూ అధికారులు ఉత్సాహం చూపుతున్నారని మండిపడ్డారు. అలా జరిగితే ఊరుకునేది లేదని, పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి ఇంకో ప్రాంతంలో ఇవ్వడానికి సరిపడా భూములు ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలో గిరిజనుల పొట్ట కొట్టడం ఎంతవరకు సబబని నిలదీశారు. ఇప్పటికైనా గ్రేహౌండ్స్, రెవెన్యూ అధికారులు ఏంచేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గాడు అప్పారావు పాల్గొన్నారు.

# సత్తాచాటిన 'ప్రభుత్వ' విద్యార్థులు

ప్రజాశక్తి-వేపాడ

వేపాడ మండలంలోని బక్కునాయుడుపేట వద్దనున్న కెజిబివి విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యులో బి.హారిక 491 మార్కులు, డి.అరుణ 486, కల్పన 482, బి.హరిత 482 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సిఎస్‌సిలో డి.స్రవంతి 956 మార్కులు, మానస 946, జి.సరోని 936, బి.నీలిమ 926 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ కిరణ్మయి తెలిపారు.

**ఆదర్శ పాఠశాలలో..** ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 75 మందికి గాను 67 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 61 మందికి 60 మంది పాసయ్యారు. ఎంపిసిలో దమ్ము దివ్య 946 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఎంపిసిలో బొబ్బిన లోకేష్ 456, కడవంటి సంధ్య 446, బైపిసిలో మంచిని వాణి 416 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ ఈశ్వరరావు తెలిపారు.

**గురుకులంలో నూరు శాతం ఫలితాలు**

బక్కునాయుడుపేట అంబేద్కర్ గురుకులంలోని విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. ఫస్టియర్ ఎంపిసిలో ఎస్.సౌజన్య 454, బైసిపిలో ఎం.సిరివెన్నెల 414 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో ఎం.కావ్య 961, టి.ఇక్షిత 954 మార్కులు సాధించి, సత్తాచాటారు.

**సత్తాచాటిన కెజిబివి విద్యార్థులు**

**కొత్తవలస :** కొత్తవలస కెజిబివి విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో బి.షైము 960 మార్కులు, జి.ఝాన్సీ 955, కె.రంజిత 952, ఎం.రోహిణి 950 మార్కులు సాధించారు. 29 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 27 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో జి.తులసి శ్రీ 461, ఎన్.అశ్విని 452, కె.రమ్య 446 మార్కులు సాధించారు. మొత్తం 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 25 మంది ఉత్తీర్ణులయ్యారు.

భోగాపురం.. దేవేంద్రను అభినందిస్తున్న ప్రిన్సిపల్ పార్వతి

**కెజిబివిలో నూరు శాతం ఉత్తీర్ణత**

**భోగాపురం :** ఇంటర్ ఫలితాల్లో భోగాపురం కెజిబివి, మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. కెజిబివిలో బైపిసి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 27 మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 31 మంది గాను 26 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ-2 బి.చంద్రమౌళి తెలిపారు. మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరంలో 134 మందికి 109 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ పార్వతి తెలిపారు. సెకండియర్‌లో 68 మందికి గాను 60 మంది పాసయ్యారని తెలిపారు. చేపలకంచేరు గ్రామానికి చెందిన మైలపల్లి దేవేంద్ర ఎంపిసిలో 973 మార్కులు, బైపిసిలో ఎ.ద్రాక్షాయిణి 970 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. తగరపువలస శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న భోగాపురానికి చెందిన బొడ్డ ఉషారాణి 461 మార్కులు సాధించింది.

**ప్రభుత్వ కళాశాలలో 96 శాతం ఉత్తీర్ణత**

**గుర్ల :** గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సురేష్ కుమార్ తెలిపారు. ఎంపిసి విద్యార్థి సిర్లి ఆదిలక్ష్మి 931 మార్కులు సాధించినట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరంలో 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

**తనూజకు 987 మార్కులు**

**మెరకముడిదాం :** ఇంటర్ ఫలితాల్లో గర్భాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో తాడ్డి తనూజ 987, ఎంపిసిలో ఎ.పవిత్ర 981 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ డివిఎస్ అరుణ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 89 మంది విద్యార్థులకు 86 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరంలో 108 మందికి 100 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

**ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి**

**తెర్లాం :** ఇంటర్ ఫలితాల్లో మండలంలోని బాలికలు పైచేయి సాధించారు. కెజిబివి, ఆదర్శ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎంఇఒ త్రినాథరావు తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో 81 మందికి 80 ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 94 మందికి గాను 89 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో బి.శ్రీనిధి 961 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి చెప్పారు.

## 'ప్రగతి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కొత్తవలస

ఉమ

సౌమ్య

కొత్తవలస ప్రగతి కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుబి మోగించారని కరస్పాండెంట్ వి.శ్రీనివాసరావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం కె.ఉమ 967 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 93 మందికి గాను 88 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. మొదటి సంవత్సరంలో 198 మంది హాజరు కాగా 182 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిలో కె.సౌమ్య ఎంపిసిలో 447 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. వీరిని కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సి.హెచ్.కృష్ణ అభినందించారు.

పవన్‌సాయి

కార్తీక్

లోకేష్

## వాగ్దేవి కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి-కొత్తవలస

ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపిసిలో పవన్ సాయి 462, పి.కార్తీక్ 461, జి.లోకేష్ 459, జి.సోమశేఖర్ 458 మార్కులు సాధించారు. కాలేజీలో 450 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు అనేకమంది ఉన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ అప్పారావు

## బైపిసిలో సత్యసాయి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బొబ్బిలి

ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బైపిసి ఫస్టియర్ వి.తనూజ 432మార్కులు, బి.కౌసల్య 429 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో పి.ఇంద్రాణి 980 మార్కులు సాధించి సత్తా చాటారు. ఎంపిసి మొదటి సంవత్సరంలో వి. పూజిత 464 మార్కులు, పి సింధూజ 462 మార్కులు, జి.గీతామాధురి 460 మార్కులు, బి.అక్షయ 460 మార్కులు సాదించి ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ చింతా అప్పారావు, డీన్ టి.చినబాబు, డైరెక్టర్ బి.వంశీ అభినందించారు.

## సత్తాచాటిన 'ఎస్‌విఎస్‌ఆర్'

ప్రజాశక్తి-పూసపాటిరేగ

ఎస్‌విఎస్‌ఆర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచింది. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో సైలాడ దుర్గాప్రసాద్ 456 మార్కులు, ఎడ్ల లక్ష్మణరావు 395 మార్కులు సాధించారు. కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ పి.పైడిరాజు తెలిపారు. రానున్న విద్యాసంవత్సరంలో మరింత ప్రతిభ కనబరిచేలా కృషి చేస్తామన్నారు.

## 'తాండ్ర పాపారాయ' విజయభేరి

ప్రజాశక్తి-బొబ్బిలి

భాను

ఇంటర్ ఫలితాల్లో తాండ్ర పాపారాయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపిసిలో మూడడ్ల స్నేహలత 463, వి.నవిత 462, బైపిసిలో పి.తేజశ్రీ 428 మార్కులు సాధించి సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో బి.భాను 988, బి.కళ్యాణి 985, బైపిసిలో చోడవరపు విజయలక్ష్మి 965 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ అరసాడ కామేశ్వరరావు, యాజమాన్య ప్రతినిధులు ప్రసాద్, కనకరావు, ప్రిన్సిపల్ ఎన్ శ్రీధర్ అభినందించారు.

సత్తాచాటిన విద్యార్థులకు స్వీట్ తినిపిస్తున్న రామమూర్తి, వాసుదేవరావు

## 'వాసు' విజయకేతనం

ప్రజాశక్తి-బొబ్బిలి

ఇంటర్మీడియట్ ఫలితాలలో వాసు జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపిసిలో సిహెచ్ హేమంత్ 463 మార్కులు, బైపిసిలో కె.శ్యామల సౌమ్య 430మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో చింతల స్వప్న 986, బైపిసిలో ఎం.తనూష 970 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు కళాశాల వ్యవస్థాపకులు రౌతు రామమూర్తి, కరస్పాండెంట్ రౌతు వాసుదేవరావు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ పోలినాయుడు, వెంకటేష్, సిబ్బంది అభినందించారు.

విక్టరీ చూపిస్తున్న విద్వాన్ విద్యార్థులు

## 'విద్వాన్' జయకేతనం

ప్రజాశక్తి-బొబ్బిలి

ఇంటర్ ఫలితాల్లో విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఫస్టియర్ ఎంపిసిలో వి.పూజిత 465, ఎన్.దీక్షిత 465, ఎస్.జ్యోతి లక్ష్మి 464, బైపిసిలో వి.శ్రావణి 427 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జి.మోహనరావు 988, బి.డీలారాణి 988, సిహెచ్ సుస్మిత 986, బైపిసిలో ఎం.దీపిక 964 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎం.వేణుగోపాలనాయుడు, ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మిప్రసాద్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

సాయిభార్గవి

మేఘన

కావ్య

## వివేకానంద విద్యార్థుల హవా

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణంలోని వివేకానంద కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సెకండ్ ఇయర్ బైపిసిలో డి.సాయిభార్గవి 987, కె.ఎర్ని మేఘన 987, కె.సత్య కావ్య 986, సాయి జ్యోత్స్న 982 మార్కులు, ఎంపిసిలో బి.కుమారి 985, ఎ.కీర్తన 985, సిహెచ్. జితేంద్ర 984, అమర్ కుమార్ 982 మార్కులు సాధించారు ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో బి.కావ్య 458, పి.శిరీష 457, పి.భాగ్యశ్రీ 456 మార్కులు, బైపిసిలో ఎస్.నవ్య 432, బి.గుణ 432, జె.యమున 431, ఆర్.సంధ్య 428 మార్కులు సాధించి సత్తా చాటారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ సిహెచ్‌ఆర్‌కె ప్రసాద్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## అపరాలు కొనుగోలుకు... ఎన్‌సిసిఎఫ్ బృందం పర్యటన

### 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - జామి

అపరాల కొనుగోళ్లలో జాప్యంపై శనివారం ప్రజాశక్తిలో 'ఒక్క గింజా కొనలేదు!' అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. పంట కొనుగోలుకు ఎన్‌సిసిఎఫ్ బందంతో కలిసి మండలంలోని విజినిగిరి, గంట్యాడ మండలం వసాది గ్రామాల్లో పర్యటించారు. జిల్లాలో గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కొనుగోలు మాత్రం చేపట్టలేదు. దీంతో రైతులు తక్కువ ధరలకు ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకుని నష్టపోతున్నారు. ఈసారైనా ఎన్‌సిసిఎఫ్ బృందాలతో కొనుగోలు చేయిస్తారో, లేదా మొక్కుబడి వ్యవహారంగానే మిగిలిపోతుందో వేచిచూడాల్సి ఉందని రైతులు చెబుతున్నారు. ఎన్‌సిసిఎఫ్ బృందం వెంట మార్క్‌ఫెడ్ డిఎం వెంకటేశ్వరావు, వ్యవసాయ అధికారులు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు ఉన్నారు.

## 'సూర్యోదయ' ప్రభంజనం

ప్రజాశక్తి - పూసపాటిరేగ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో పూసపాటిరేగ సూర్యోదయ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. మొదటి సంవత్సరం ఎంపిసిలో చిల్ల రామసూరిరెడ్డి 465 మార్కులు సాధించాడు. బైపిసిలో మిరప జ్యోతి 424 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం బైపిసిలో నక్కాన రమ్య 988 మార్కులు, ఎంపిసిలో సువ్వాడ స్వాతి 987, మహంతి వెంకటలక్ష్మి 986 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 950 మార్కులు దాటిన వారు 34 మంది ఉండగా, 900 దాటిన వారు 62 మంది ఉన్నారు. కళాశాల కరస్పాండెంట్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ కళాశాలకు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు రావడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరింత మందికి ర్యాంకులు వచ్చేలా కృషి చేస్తామన్నారు.

## చెరువు ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-తెర్లాం

మండలంలో పెరుమాళి రెవెన్యూ పరిధిలోని ఎర్ర చెరువు ఆక్రమణలను శనివారం అధికారులు తొలగించారు. ఆక్రమణలను తొలగించాలని రైతులు గ్రీవెన్స్‌లో పరస్పరం ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ హేమంత్‌కుమార్ ఆదేశాలతో ఆర్ఐ కృష్ణమూర్తి, విఆర్ఒ సుధ.. ఎర్రచెరువు సరిహద్దులను గుర్తించారు. ఆక్రమణలను జెసిబి సహాయంతో తొలగించారు. మరికొంతమందికి ఫారం-7, 6 నోటీసులు జారీ చేసినట్లు ఆర్ఐ తెలిపారు. కొంతమంది ఆక్రమణలను తొలగించి, మిగతా వారివి వదిలేయడం సరికాదని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందిస్తున్న గాయత్రి కళాశాల ప్రతినిధులు

## 'గొట్లాం గాయత్రి' విజయ పరంపర

ప్రజాశక్తి-బొండపల్లి

ఇంటర్ ఫలితాల్లో గొట్లాం గాయత్రి జూనియర్ కళాశాల విజయ పరంపరను కొనసాగించింది. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో బి.శివకేశవ 465, ఆర్.శివశంకర్ 464, టి.శంకరరావు 464, ఆర్.లాస్య 463, పి.కృష్ణారావు 463 మార్కులు, బైపిసిలో వి.శ్రుతి 434, చందనాల మెర్సి 432, కె.రేష్మశ్రీ 432 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఎన్.అనసూయ 987, అల్లు రమ్య 985 మార్కులు, బైపిసిలో కె.నిహారిక 970, డి.వనజ 969 మార్కులు సాధించారు. వీరిని కళాశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపల్ అభినందించారు.

# పేనాలు పోయినా దిక్కులేదా?

**ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి**

ఔను...! జిల్లాలో పేదల పేనాలు పోతున్నాయ్... ప్రజారోగ్యానికి చిల్లుపడుతోంది. అయినా సరే... ప్రభుత్వానికిగానీ, అధికార పార్టీకి గానీ పెద్దగా పట్టింపు ఉన్నట్టుగా కనిపించడం లేదన్న విమర్శలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఫిర్యాదులు అందితే సంబంధిత ఆసుపత్రి యాజమాన్యాలపై జులుం ప్రదర్శించి, బెదిరింపు చర్యలకు పాల్పడడం తప్ప, న్యాయంగా ఆయా యాజమాన్యాలకు ఇవ్వాల్సిన బకాయిల చెల్లింపునకు మాత్రం పూనుకోవడం లేదు. స్థానిక నాయకులకు రాజకీయ పలుకుబడి ఉంటే అరుదైన సందర్భాల్లో జోక్యం చేసుకుని సెటిల్‌మెంట్ చేయడం తప్ప అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం లేదు. ప్రతిపక్ష నాయకులు తమ సిఫార్సులతో రోగులకు పరోక్షంగా సాయపడడమే గొప్పగా భావిస్తున్నారు. ఈనేపథ్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ డొల్లతనం బయటపడడం సంగతి అటుంచితే, ప్రజారోగ్యం క్షీణిస్తోంది. వైద్యరంగం ప్రైవేటీకరణలో భాగంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని పాలకులు గొప్పగా చెప్పుకుంటారు. వైఎస్ఆర్ హయాంలో ప్రవేశపెట్టిన ఈ పథకం దేశానికే ఆదర్శమంటూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు, మునుపటి వైసిపి ప్రభుత్వాలు ప్రభోదించిన సంగతి విధితమే. తామేమీ తక్కువ కాదంటూ ఈ పథకాన్ని కొనసాగిస్తున్నట్టు చెప్పుకుంటూ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, ఎన్‌టిఆర్ ఆరోగ్య శ్రీగా పేరు మార్చిన టిడిపి - జనసేన కూటమి ప్రభుత్వం ఆ పథకానికి నిధులు మాత్రం కేటాయించడం లేదు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రూ.3,500కోట్ల బకాయి

ఉన్నట్టుగా సమాచారం. ఇందులో ఉమ్మడి విజయనగరం జిల్లాలో సుమారు వంద ఆసుపత్రులకు రూ.250కోట్ల వరకు బకాయి ఉన్నట్టుగా అంచనాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విజయనగరం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు భారీ మొత్తంలో బకాయిలు ఉండడం వల్ల ఆరోగ్య శ్రీ సేవలందించేందుకు కొన్ని యాజమాన్యాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. ఇదే సాకుతో రోగుల నుంచి భారీగానే డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కాస్త ఈ పథకంపై అవగాహన, చొరవ ఉన్నవారం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చేరగలుగు తున్నారు. వివిధ రోగాలకు వైద్యసేవలు అందించేందుకు వీలుగా రాష్ట్ర స్థాయిలో అప్రూవల్ ఇస్తున్నప్పటికీ, సుమారు ఏడెనిమిది నెలలుగా చెల్లింపులు లేకపోవడంతో యాజమాన్యాలు రోగులు పూర్తిగా కోలుకోకుండానే డిశ్చార్జి ఇస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం జిల్లాలోని ఓ ఆస్పత్రిలో నిరుపేద వ్యక్తి ఊపిరి తిత్తుల సమస్యలతో చేరాడు. నాలుగు రోజుల తరువాత చనిపోయాడు. చేరిన సమయంలో ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని యాజమాన్యం చెప్పిందట. తీరా చనిపోయాక ఆరోగ్య శ్రీ డబ్బులు రాలేదు. కాబట్టి రూ.40వేలు చెల్లించి మృతదేహాన్ని తీసుకెళ్లాలంటూ యజమాన్యం మెలికపెట్టింది. దిక్కుతోచని స్థితిలో గ్రామ స్థాయి నాయకుడు ఓ మాజీ ఎమ్మెల్యేను ఆశ్రయించాడు. ఆయనకు కాస్త రాజకీయ పలుకుబడి ఉండడంతో యాజమాన్యం వెనక్కి తగ్గింది.

ఆరోగ్య శ్రీ డబ్బులు రాకపోవడం వల్లే డబ్బులు అడిగామన్నది ఆ యాజమాన్యం వాదన. ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఆ యాజమాన్యానికి లేకపోవడం వల్ల శవాన్ని అడ్డం పెట్టుకుని డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిందన్నది ఇక్కడ స్పష్టంగానే అర్థమైంది. మరో కార్పొరేట్ ఆసుపత్రిలో గుండె జబ్బుతో చేరిన ఒక రోగికి కూడా ఇటువంటి అనుభవమే ఎందురైంది. ఎలాగూ ఆరోగ్య శ్రీ ద్వారా డబ్బులు రావడం లేదని భావించిన ఆ యాజమాన్యం కొన్ని మందులు రోగి కుటుంబ సభ్యులతోనే కొనిపించింది. ఇది చాలదన్నట్టు ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండడం వల్ల ఆ వైద్యసేవలకు తక్షణం రూ.50వేలు కట్టాలంటూ ఒత్తిడి చేసింది. ఆ కుటుంబం డబ్బులు చెల్లించుకోలేని పరిస్థితుల్లో ఉండడం వల్ల నత్తే నయం అన్నట్టుగా అంతా బాగానే ఉందటూ డిశ్చార్జి ఇచ్చేసింది. ఇలా ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఆసుపత్రి యాజమాన్యాలు వైద్యసేవలు అందించేందుకు నచ్చడం లేదు. తప్పని సరి పరిస్థితుల్లో చేర్చుకున్నా కనీసం మెయింటెనెన్స్ ఛార్జీలైనా లాగేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఔను మరి...! డబ్బులు ఇవ్వకుండా ఎవరు మాత్రం వైద్యం చేస్తారు. ఎంత కాలం భరిస్తారు. దీన్ని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఇలాంటి సమస్యలు బయటపడిన ఆసుపత్రులపై బెదిరింపు చర్యలకు పాల్పడం తప్ప బకాయిలు చెల్లించడం లేదని ఆసుపత్రి యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పేనాలు పోతున్నా అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు రోగుల నుంచి వినిపిస్తున్నాయి.

## మే 20న దేశవ్యాప్త సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

విధానాల వలన కార్మికులు బతుకులు నానాటికి దుర్భరంగా మారుతున్నాయన్నారు. కార్మికులపై ప్రభుత్వం కక్ష పూర్తీకంగా వ్యవహరిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు బివి రమణ, ఎన్‌వై నాయుడు, పి.రాము, కె.సాంబమూర్తి, వి.ఇందిర, శాంతి కుమారి, ఉమామహేశ్వరి, జి వెంకటరమణ, అన్ని రంగాల సంగాల సిఐటియు బాధ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు

**విజయనగరం టౌన్:** విజయనగరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పతివాడ చంద్రశేఖర్ (చిన్ని) ఆధ్వర్యంలో స్థానిక 43, 44 వ డివిజన్ లలో ఏర్పాటు చేసిన ' డొక్కా సీతమ్మ' చలి వేంద్రాలను రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జొన్నవలస ఎంపిటిసి పూసపాటి రాజేష్ బాబు చేతుల మీదగా శనివారం ప్రారంభించారు.

# ప్రభుత్వ కళాశాలల్లో మన్యం జిల్లా ఫస్ట్

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 1937 విద్యార్థులకు గాను 1349 మంది, ద్వితీయ సంవత్సరం 1605 విద్యార్థులకు గాను 1294 మంది ఉత్తీర్ణులై 80.6శాతం నమోదు చేశారు. కెజిబివి, మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ, కళాశాలలతో పాటు ప్రైవేటు కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులై జిల్లాను రాష్ట్రస్థాయిలో ఆరు, ఏడు స్థానాల్లో నిలిపారు. ఇంతటి విజయానికి కారణం కలెక్టర్‌తో పాటు, అధికారులు ఇచ్చిన ప్రోత్సాహం, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కృషి డివిఇఒ మంజులా వాణి తెలిపారు.

**విజయ నగరం జిల్లాకు 12, 13 స్థానాలు**

ఇంటర్ ఫలితాల్లో విజయనగరం జిల్లా ఫస్ట్ ఇంటర్ 12వ స్థానం, సెకెండ్ ఇంటర్‌లో 13వ స్థానంలోనూ నిలిచింది. జిల్లాలో మొదటి ఇంటర్ లో జనరల్ విద్యార్థులు 17,636మంది హాజరు కాగా 11,525 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 65 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 15,512 మంది హాజరు కాగా 12,340 మంది ఉత్తీర్ణులై 80శాతం ఫలితాలు సాధించారు. ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచారు. ప్రథమ ఇంటర్లో బాలురు 7937 మందికి గాను 5187 మంది ఉత్తీర్ణులై 65.35 శాతం, బాలికలు 9699 మందికి గాను 6339 మంది ఉత్తీర్ణులై 65.35 శాతం నమోదు చేశారు. ద్వితీయ ఇంటర్ లో బాలురు 6824 మంది విద్యార్థులకు గాను 5430 మంది ఉత్తీర్ణులై 79.57 శాతం, బాలికలు 8688 మందికి 6910 మంది ఉత్తీర్ణులై 79.53 శాతం ఫలితాలు సాధించారు. ఇంటర్ ఒకేషనల్ ప్రథం సంవత్సరంలో 53.87 శాతం, ద్వితీయ ఇంటర్ లో 60.82 శాతం ఫలితాలు నమోదు చేశారు. ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో చైతన్యకళాశాలకు చెందిన బలగ జయేంద్ర నాయుడు 990, బైపిసిలో పి.లావణ్యశ్రీ 989, నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ కళాశాలకు చెందిన బర్ల లలిత 989 మార్కులు సాధించారు. శీ వెంకటేశ్వర ఎఐఎటి ఐఐటి నీట్ అకాడమికి చెందిన బి.రోషిని ద్వితియ ఇంటర్ ఎంపిసిలో 989 మార్కులు సాధించారు. బైపిసిలో పైలా సింగ్ 987 మార్కులు సాధించారు. పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు మే 12 నుంచి 20వ తేదీ వరకు అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్‌బోర్డు అధికారులు తెలిపారు.

**మొదటి ఇంటర్లో..**

విజయనగరం జిల్లాలో మొదటి సంవత్సరం 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి 1828మంది హాజరు కాగా 885 మంది ఉత్తీర్ణులయ్యారు. 48.41 శాతం ఫలితాలు నమోదు చేశారు. 13 మోడల్ స్కూల్స్ నుంచి 1105 మందికి గాను 880 మంది ఉత్తీర్ణులై 79.63 శాతం ఫలితాలు నమోదు చేశారు. 19 కెజిబివి పాఠశాలల నుంచి 589 మంది పరీక్ష రాయగా 432మంది ఉత్తీర్ణులై 73.34 శాతం ఫలితాలు నమోదు చేశారు. 8 సాంఘిక సంక్షేమ గురుకులాల నుంచి 380మందికి, 314 మంది ఉత్తీర్ణులై, 82.63 శాతం ఫలితాలు నమోదు చేశారు. 5 అప్ గ్రేడ్ చేయబడిన ప్రభుత్వ హై స్కూల్ నుంచి 98 మందికి,19 మంది ఉత్తీర్ణులై,19.38 శాతం ఫలితాలు నమోదు చేశారు. 83 ప్రైవేట్ కళాశాలల నుంచి మొదటి ఇంటర్‌లో 13429 మందికి గాను 8799 మంది ఉత్తీర్ణులై 66.52 శాతం ఫలితాలు సాధించారు.

**ద్వితీయ ఇంటర్ లో...**

విజయనగరం జిల్లాలో19 ప్రభుత్వ కాలేజీల్లో మొత్తం 1376 మంది విద్యార్థులకు 958 మంది ఉత్తీర్ణులై 69.62 శాతం, 13 మోడల్ స్కూల్స్ నుంచి 853 మందికి 790 మంది ఉత్తీర్ణులై 92.61 శాతం, 19 కెజిబివిల నుంచి 419 మందికి 388 మంది ఉత్తీర్ణులై 92.60 శాతం సాధించారు. 8 సాంఘిక సంక్షేమ గురుకులాల నుంచి 298 కి 274 మంది ఉత్తీర్ణులై 91.90 శాతం, హైస్కూల్ ప్లస్ ధర్మవరం నుంచి 10 మందికి 9 మంది ఉత్తీర్ణులయ్యారు. 83 ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుంచి 12,439 మంది విద్యార్థులకు 9780 మంది ఉత్తీర్ణులై 78.68 శాతం ఫలితాలు నమోదు చేశారు.

**కెజిబివి విద్యార్థినుల ప్రతిభ**

విజయనగరం జిల్లాలో కెజిబివి విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో అద్భుత ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం మొత్తం 824 మంది విద్యార్థినులలో 641 మంది ఉత్తీర్ణత సాధించి 78శాతం విజయం నమోదు చేసారు. ద్వితీయ ఇంటర్‌లో 637 మంది విద్యార్థినులలో 581 మంది ఉత్తీర్ణత సాధించి 91శాతం సాధించారు. ఈ ఫలితాలు కెజిబివి విద్యార్థినుల ప్రతిభను తేటతెల్లం చేసిందని, భవిష్యత్‌లో ఉన్నత విద్యకు మార్గం సుగమం చేస్తున్నాయని సమగ్రశిక్ష ఎపిసి ఎ.రామారావు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు.

**కలెక్టర్ అభినందనలు**

**పార్వతీపురం రూరల్ :** మన్యం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రాష్ట్రస్థాయిలో మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో మొదటి, సెకెండ్ ఇయర్ జనరల్ విభాగంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. డిఐఇఒ డి మంజులావాణికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయరామారావుతో పాటు అధ్యాపకులు అభినందించారు.

**జిల్లా ఫస్ట్ రాకేష్, వేణు**

**పాచిపెంట :** ఇంటర్ ఫలితాల్లో పి.కోనవలస ఎపి ప్రభుత్వ గిరిజన బాలుర సంక్షేమ కళాశాలకు చెందిన విద్యార్థులు జిల్లాలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో బంటి రాకేష్ 979 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచాడు. ప్రథమ ఇంటర్ హెచ్‌ఇసిలో గెమ్మెల వేణు 493 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. వీరిని అధ్యాపకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ఎనలేనిది : ఎస్‌పి

**విజయనగరంకోట :** ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోను, శాంతిభద్రత పరిరక్షణలోను సిసి కెమెరాల పాత్ర ఎన లేనిదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ప్రజల భద్రతలో సిసి కెమెరాల పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ నేరాలను చేధించడంలో సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పబ్లిక్, ప్రైవేటు స్థలాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుతో చోరీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించ వచ్చునన్నారు. ఒకవేళ నేరం జరిగితే నేరం జరిగిన తీరును సిసి కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజులు పరిశీలించి, వాటి ఆధారంగా కేసుల దర్యాప్తు చేపట్టడం, నేరస్థులను గుర్తించి, ఆయా కేసులను చేధించే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో సిసి ఫుటేజులు ఆధారంగా సాక్ష్యాల సేకరణకు, కూడా కార్యాలయాల్లో, వ్యాపార లావాదేవీల్లో పర్యవేక్షణకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్లులో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వలన ప్రజల భద్రతకు భరోసా లభిస్తుందన్నారు.




## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

**ప్రజాశక్తి-గంట్యాడ**

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మరణించాడు. ఈ సంఘటన విజయనగరం-బొడ్డవర జాతీయ రహదారిపై గింజేరు కూడలిలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కోరాపుట్ జిల్లా బందుగామ మండలం అలమండ గ్రామానికి చెందిన ఆరిబిల్లి నాని (20) విజయనగరంలోని ఓ ప్రయివేటు డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి రెండో ఏడాది చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం తాటిపూడిలో జరిగిన రిసెప్షన్‌కు స్నేహితులతో కలిసి వెళ్లాడు. శుక్రవారం అర్ధరాత్రి బైక్‌పై తిరిగి వస్తుండగా గింజేరు కూడలిలో డివైడర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. వెనుక కూర్చున్న జాగరపు వంశీకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ అశోక్‌కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**ప్రజాశక్తి - పాలకొండ**

మండలంలోని విపిరాజుపేట జంక్షన్ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. పాలకొండకు చెందిన సురేష్ స్కూల్ బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనదారుడు గొర్రెలు మోహన్‌రావు (24) తలకు బలమైన గాయమైంది. స్థానికుల సహాయంతో ఆయన్ను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కోటిపల్లి గ్రామస్తుడు ఎస్సై ప్రయోగమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## కంట్లో కారం చల్లి.... పుస్తెలతాడు చోరీ

రాజాం మండలం పొగిరి గ్రామంలో శనివారం జిడ్డు చిన్నమ్మడు అనే మహిళ కంటిలో గుర్తు తెలియని వ్యక్తి కారం చల్లి 38గ్రాముల బంగారం అపహరిచారు. ఆమె తన పశువుల కల్లంలో ఆవులకు మేత వేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె కంటిలో కారం చల్లి బంగారు పుస్తెలతాడును లాక్కొని బైక్ పై వెళ్ళిపోయాడు. ఆమె గట్టిగా కేకలు వెయ్యడంతో, తన భర్త దొంగ వెనుక వెంబడించారు.అయినా దొరకకుండా వెళ్లిపోయాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు రాజాం టౌన్ సీఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో బోల్తా.. ఐదుగురికి గాయాలు

**ప్రజాశక్తి - మక్కువ**

సాలూరు మండలంలోని లొద్ద వాటర్ ఫాల్స్ చూసేందుకు వెళ్లిన స్నేహితులు తిరిగి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. మండలంలోని కొయ్యన్నపేటకు చెందిన స్నేహితుల వద్ద వాటర్ ఫాల్స్ చూసి వచ్చేందుకు అదే గ్రామం నుంచి ఆటోపై వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో తుండ పంచాయతీ జోడుమామిడివలస సమీపాన ఆటో బోల్తా పడింది. దీంతో ఐదుగురికి గాయాలయ్యాయి. వీరిని మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొయ్యన్నపేటకు చెందిన గంట రాజు, సంగల శ్రీనుతో పాటు విశాఖపట్నంకు చెందిన యువకులు కూడా గాయపడినట్లు తెలిసింది

విక్టరీ చూపుతున్న ఎఐఎటి కళాశాల విద్యార్థులు, యాజమాన్యప్రతినిధులు

## ఎఐఎటి అద్భుత విజయం

ప్రజాశక్తి-విజయనగరం

ఇంటర్ ఫలితాల్లో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఎఐఎటి ఐఐటి నీట్ అకాడమి అద్భుతమైన ఫలితాలు సాధించి సత్తా చాటుకుంది. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపిసిలో బి.రోషిని 989, చల్లా జీవనరేఖ 987 మార్కులు సాధించారు. మరో ఆరుగురు విద్యార్థులు 980 మార్కులు సాధించారు. బైపిసిలో పైలా సింగ్ 987, వి.మోను 982 మార్కులు సాధించారు.

మొదటి ఏడాది ఫలితాల్లో ఎంపిసిలో పి.స్వాతి 466, డి.సరయు 465 సాధించారు. బైపిసిలో ఎస్కె తోఫిక 434, మరో ఇద్దరు 430 మార్కులు దాటి సాధించారు. విద్యార్థులకు కళాశాల యాజమాన్యం గుప్త అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్, అధ్యాపకులు

## లక్ష్మీ గణపతి కాలేజి అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి-విజయనగరం

నగరంలోని కెఎల్పురంలోగల శ్రీలక్ష్మీగణపతి కళాశాల ఇంటర్లో అద్భుత ఫలితాలు సాధించింది. మొదటి ఏడాది ఫలితాల్లో ఎంపిసిలో మూకల రూపిత 465, బైపిసిలో బి.సంగీత 433 మార్కులు సాధించారు సీనియర్ ఇంటర్ లో ఎస్.యమున 984 మార్కులు సాధించారు. వీరితో పాటు చాలా మంది విద్యార్థుల మంచి ఫలితాలు సాధించారు ఇంత మంచి ఫలితాలు సాధించిన అందరికీ ప్రిన్సిపాల్ ఎల్ శివకుమార్ అభినందనలు తెలిపారు.

## శ్రీ మహాలక్ష్మి కళాశాల విద్యార్థులు జయకేతనం

ఇంటర్ ఫలితాలలో నగరంలోని శ్రీ మహాలక్ష్మి జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఎంపిసిలో జి.జాహ్నవి 464, అర్ మాధవి 463, ఈ.స్వాతి 432 మార్కులు సాధించారు. ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో ఎం.అశ్విత 983, డి.యజ్ఞేశ్వరరావు 983, ఎం.స్వాతి 982 మార్కులు సాధించి సత్తా చాటారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సింహా చలం నాయుడు, యాజమాన్యం సిహెచ్ వెంకటరావు, వి.కృష్ణ అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

హేమంతకుమార్(462), పి.సిరి వర్షిణి (987), లక్ష్మి స్వాతి (975)

## శ్రీనివాస కళాశాల ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-విజయనగరం

నగరంలోని బాలాజీనగర్లో గల శ్రీనివాసా జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఫస్టిఇంటర్ ఫలితాల్లో ఎంపిసిలో సిహెచ్ హేమంతకుమార్ 462, బైపిసిలో ఎస్కె సమీరా 429, ఎంఇసిలో డి.చైతన్య 462, సీనియర్ ఇంటర్లో ఎంపిసిలో పి.సిరి వర్షిణి 987, బైపిసిలో కె .లక్ష్మి స్వాతి 975 మార్కులు సాధించారు వీరు కాకుండా మొదటి ఏడాదిలో 400 మార్కులు దాటిన వారు 50 మంది విద్యార్థులు, సీనియర్ ఇంటర్లో 900 మార్కులు దాటిన వారు 46 మంది విద్యార్థుల ఉన్నారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు కార్సపాండెంట్ సీతారామరాజు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అభినందనలు తెలిపారు

## చైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విజయనగరం శ్రీచైతన్య కళాశాల ఇంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి ఇంటర్ ఎంపిసిలో చుక్క భవాని 466, వి.గీత లావణ్య రెడ్డి 466, వి.త్రినయాని 465 సాధించారు. బైపిసిలో ఎం.యమునా కృష్ణ ప్రియ 432, ఎ.దీప్తిమయి 432, డి.జ్యోతి స్వరూప 432 మార్కులు సాధించారు. ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో బలగ జయేంద్ర నాయుడు 990, జి.మోహన్ వంశీ 989, జి.సాయి భరత్ 988, ఎం. జ్ఞాన హాసిని 988, బైపిసిలో పి.లావణ్య శ్రీ 989, ఎం.ఈశ్వర తేజ 988 మార్కులు సాధించి అగ్ర స్థానంలో నిలిచారు. వీరిని చైతన్య విద్యా సంస్థలు ఎజిఎం పి.నర్సు నాయుడు, జోనల్ ప్రిన్సిపాల్ కె.శ్రీధర్, జోనల్ ఎడి మధుసూదనరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్రరావు అభినందించారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కొత్తవలస

మండలంలో ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గాడు అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. శనివారం మండలంలో దెందేరు, గులివిందాడ రెవెన్యూ పరిధిలో ఉన్న మిద్దిబంద చెరువులో ఉపాధి వేతనదారులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే ఉపాధి హామీకి బడ్జెట్లో కోత విధించిందని వివరించారు. ఇది చాలదంటూ బడ్జెట్లో నిధులను దారిమళ్లిస్తూ కాంట్రాక్టర్లకు రోడ్లు, డ్రెయిన్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు వాడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిబంధనప్రకారం పని చేసిన 15 రోజుల్లోగా పేమెంట్లు చెల్లించాల్సి ఉన్నా, 13 వారాలు కావస్తున్నా కూలి డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. కూలీలకు ఇవ్వాల్సిన అలవెన్సులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఎగ్గొడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో గుత్తిన రేవతి, గవర రాణి, మదీనా జానకి, బంధం లక్ష్మి, గొల్జాన దేవి, విరోతి కుమారి, గొల్లమల్ల దేవి, మదిన కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కె కాలేజీకి స్టేట్ సెకండ్, థర్డ్ మార్కులు

### మొదటి ఇంటర్ బైపిసిలో రాష్ట్రస్థాయి రెండోస్థానం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఫస్ట్ బైపిసిలో స్టేట్ సెకండ్, ఎంపిసిలో థర్డ్ మార్కులు సాధించినట్లు ఆర్కె జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.భూపాల్ తెలిపారు. కళాశాలలో ఫస్ట్ బైపీసీలో చదువుతున్న వసంతాడ చాందిని 435 స్టేట్ సెకండ్ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ ఎంపిసిలో ౧ంబలి దీప్తి 464 స్టేట్ థర్డ్ మార్కులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. సెకండ్ ఎంపిసి చదువుతున్న బల్లా దీపిక పార్వతీపురం టౌనలో ఫస్ట్ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ ఎంపిసిలో 45 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారన్నారు. ఫస్ట్ బైపిసిలో ఆరుగురు విద్యార్థులు 400కు పైగా మార్పులు సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలకు కారకులైన అధ్యాపకులను, సిబ్బందిని ఆర్కె జనహిత విద్యాసంస్థల కరెస్పాండెంట్ పూడు రామకృష్ణ, జాయింట్ డైరెక్టర్ పూడ, కళాశాల అధ్యాపకులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

విక్టరీ చూపుతున్న కళాశాల విద్యార్థులు

## తమ్మినాయుడు కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - పాలకొండ

ఇంటర్ఫలితాల్లో స్థానిక తమ్మి నాయుడు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం చూపారు. ఫస్ట్ ఇయర్ బైపిసి లో మజ్జి తులసికి 465 మార్కులు సాధించి మన్యం జిల్లాలోని ప్రథమ స్థానం సాధించింది. సెకండ్ ఇయర్ బైపిసిలో కె.ప్రహర్షిణి 985, ఎంపిసిలో ఎస్.యమున 986 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్లో 400 పైబడి 79 మందికి మార్కులు వచ్చాయని, సెకండ్ ఇయర్లో 400 పైబడి మార్కులు 85 మంది విద్యార్థులకు వచ్చాయని తమ్మినాయుడు విద్యాసంస్థల అధ్యక్షులు శెట్టి నారాయణమ్మ, ప్రిన్సిపల్ తిరుపతిరావు ఇంచార్జ్ వి.అనిల్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల అధ్యక్షులు





## ఇంటర్ ఫలితాల్లో వేదాంత హవా

ప్రజాశక్తి - పార్వతీపురం

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సెకెండియర్ ఎంపిసిలో విహెచ్. జ్యోత్స్న 979 మార్కులు, బైపిసి విభాగంలో హారిక 974 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో ఆర్.జస్వంత్ కుమార్ 461, బైపిసిలో కె.శ్రీశాంత్ 425 మార్కులు సాధించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పద్మశాలీలకు గుర్తింపు

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పద్మశాలి సామాజిక తరగతికి గుర్తింపు లభించింది. పద్మశాలీ ప్రజలు అత్యధికంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆయన విజయంలో పద్మశాలీల పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పద్మశాలీ సామాజిక తరగతి ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, ప్రభుత్వం గౌరవ స్థానాన్ని కల్పించింది. మంగళగిరిలో పేద పద్మశాలీలకు ఇళ్ల పట్టాలు అందించారు. అందుకు మంత్రి లోకేష్, చిన్నతరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలి.

**– నీలంశెట్టి భాస్కరరావు, పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు, రామవరం, గంట్యాడ మండలం**

## కోట్లాది రూపాయలతో గ్రామాలాభివృద్ధి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో రామవరం పంచాయతీ పరిధిలోని రామవరం, కరకవలస గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. కరకవలస ప్రాథమిక పాఠశాల నుంచి అయ్యన్నపేట పంచాయతీ కాలనీ వరకు బిటి రోడ్డును రూ.2 కోట్లతో నిర్మిస్తున్నాం. ఇందిరమ్మ కాలనీలో 25 లక్షలతో సిసి రోడ్డు, జగదాంబ నగర్ కాలనీలో 17 లక్షలతో సిసి రోడ్డు, కాలువలు నిర్మాణం చేపడుతున్నాం. రామవరంలో 60 లక్షలతో సిసి డ్రెయిన్లు నిర్మిస్తున్నాం. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తున్నాం.

**– అల్లు విజయకుమార్, రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్, రామవరం, గంట్యాడ మండలం**

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

బోనంగి గ్రామాన్ని రూ.కోటి 26 లక్షలతో అభివృద్ధి చేస్తున్నాం. రూ.40 లక్షలతో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మిస్తున్నాం. గ్రామంలో రూ.86 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాలు ప్రారంభించాం. బోనంగి కూడలి నుంచి మదనాపురం కూడలి వరకు బిటి రహదారి నిర్మాణానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీనిచ్చారు. మంత్రి ద్వారా గ్రామంలో ఉన్న పేదల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తాం.

**– గోపిశెట్టి శంకర్రావు , టిడిపి సీనియర్ నాయకులు, బోనంగి, గంట్యాడ మండలం**

## 20 ఏళ్లుగా పార్టీకి సేవలు

### టిడిపి మండల అధ్యక్షులు భాస్కరనాయుడు

ప్రజాశక్తి-గంట్యాడ

20ఏళ్లగా టిడిపికి సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నానని టిడిపి మండల అధ్యక్షులు కొండపల్లి భాస్కరనాయుడు తెలిపారు. 11ఏళ్లగా గజపతి నగరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అధిష్టానం ఆదేశాల మేరకు కృషి చేస్తున్నానని చెప్పారు. ఆయన శనివారం ప్రజాశక్తితో మాట్లాడారు. తమ గ్రామాన్ని సొంత నిధులతో అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దినటుల తెలిపారు. 2005లో తన సోదరుడు కొండపల్లి నూకారావును సర్పంచ్‌గా గెలిపించగా, 2013లో తాను, 2019లో సోదరుడు కొండపల్లి శ్రీధర్ సర్పంచ్‌గా సేవలందించామని చెప్పారు. ప్రస్తుతం 11ఏళ్లగా మండల పార్టీ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నానని తెలిపారు. గతంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ నియమాలకు కట్టుబడి సొంత నిధులతో పార్టీకి సేవలందిస్తున్నానని తెలిపారు. పార్టీకి తానుఅందిస్తున్న సేవలను ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో అభినందించారని తెలిపారు. పార్టీ చేపట్టిన అనేక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నానని, ఇటీవల విజయవాడలో వరద బాధితులకు వారం రోజులు పాటు సేవలందించానని, ఆర్థిక సాయం కూడా చేశామని తెలిపారు. అధిష్టానం గుర్తించి తనకు నామినేటెడ్ చైర్మన్ పదవి ఇప్పించాలని కోరారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలే కీలకం

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

నేరాలను అదుపుచేయడంలో, నేరస్తులను కనిపెట్టడంలో, శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని ఎస్‌పి ఎస్‌వి మాధవ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాచిపెంటకు చెందిన నల్లి షణ్ముఖరావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నేరాల అదుపునకు సహకరించేందుకు ఎస్‌పి కార్యాలయంలో రూ.1.20లక్షలు విలువ చేసే 40 సీసీ కెమెరాలు, దానికి సంబంధించిన డివిఆర్‌లతో పాటు వాటిని అమర్చేందుకు పరికరాలను ఎస్‌పికి అందించారు. వీటిని తమ మండలంలో శాంతిభద్రతల నిర్వహణకు ఉపయోగించాలని కోరారు. దాత ప్రయత్నానికి ఎస్‌పి అభినందిస్తూ అతడ్ని ఆదర్శంగా తీసుకుని ప్రజల భద్రతలో సిసి కెమెరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాపర్స్(బ్యారికేడర్స్) పాత్రను గుర్తించి వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఎస్‌పి అంకిత సురాన, ఎఆర్ డిఎస్‌పి థామస్ రెడ్డి, ఎస్‌పి సిబ రంగనాథం, డిసిఆర్‌బి సిఐ ఆదాం, సాలూరు టౌన్ సిఐ అప్పలనాయుడు, సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ, ఎఆర్ ఆర్ఐలు నాయుడు, రాంబాబు పాచిపెంట ఎస్ఐ కె.వెంకట సురేష్ పాల్గొన్నారు.

సిసి కెమెరాలను అందజేస్తున్న షణ్ముఖరావుతో ఎస్‌పి మాధవరెడ్డి

## ఎమ్మెల్యే ప్రజా దర్బార్

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురంలో గల ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తన క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. బిత్ర పాడు నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని కోరారు. వీటితో పాటు తాగునీరు, రోడ్లు తదితర సమస్యలపై ప్రజలు వినతులు ఇచ్చారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - సీతానగరం

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. మండలంలోని బుడ్డిపేటలో టీకా కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. టీకా అర్హుల జాబితాను పరిశీలించి షెడ్యూల్ ప్రకారం సకాలంలో టీకాలు వేయడం జరుగుతుందా అని పిల్లల వయస్సు, తేదీలను గమనించారు. వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. వ్యాక్సిన్ వయల్స్, వివిఎం, ఎఇఎఫ్ఐ కిట్లను తనిఖీ చేశారు. టీకా వేసిన వివరాలను యూవిన్, ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పిల్లల ఆరోగ్యాన్ని తరచూ పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం పి.సింహాచలం, ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, అంగన్వాడీ సిబ్బంది సుజాత తదితరులు ఉన్నారు.

## వివేకవర్ధిని కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి - సీతానగరం

ఇంటర్ ఫలితాల్లో మండలంలోని చినబోగిలిలో ఉన్న వివేకవర్ధిని జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. సెకెండ్ ఇంటర్ ఎంపీసీలో చీకటి రిషిత 972 మార్కులు సాధించింది. అలాగే ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో అల్లు యోగేశ్వర్ 431 మార్కులు సాధించాడు. తమ కళాశాల నుంచి హాజరైన విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారని కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి,తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న భాస్కర కాలేజీ యాజమాన్యం

## ఇంటర్ ఫలితాల్లో 'భాస్కర్' విజయభేరి

ప్రజాశక్తి - పార్వతీపురం

ఇంటర్ ఫలితాలలో స్థానిక భాస్కర్ కాలేజ్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో రెడ్డి వెంకటేష్ 458, పసుపురెడ్డి రోహిత్ 452, గాయత్రి 450, గంగు నాయిని ధనలక్ష్మి 470, మండంగి గ్రేస్ ఎలిజబెత్ 470 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో మడక అశోక్ 959, బైపిసిలో మజ్జి లక్ష్మి 936 మార్కులు సాధించారు. వీరికి కాలేజ్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్, సిబ్బంది అభినందనలుతెలిపారు.

## సీతంలో 'కెరీర్ మార్గదర్శకత్వం'పై ఉపన్యాసం

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలో కెరీర్ మార్గదర్శకత్వం అనే అంశంపై 'టెక్ మహీంద్ర' కంపెనీలో సీనియర్ క్యూఎ లీడ్‌గా పనిచేస్తున్న ఆరాధ్యుల మాధవి అతిథి ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే కంప్యూటర్ సైన్స్ పాఠ్యాంశాల్లో అవగాహన పెంచుకోవాలని, కార్యశాలలకు, అవగాహన సదస్సులకు వెళ్లి కంప్యూటర్ సైన్స్ లో ప్రావీణ్యం పెంచుకోవాలని తెలిపారు. తద్వారా కొత్తగా వస్తున్న సాంకేతికతలో ప్రావీణ్యం పెరుగుతుందని, సమయపాలన పాటించాలని, దానివలన విజయం సాధిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి, మొదటి సంవత్సర విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల హవా

ప్రజాశక్తి-నెల్లిమర్ల

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉత్తమమైన మార్కులు సాధించి సత్తాచాటాయి. బిసి గురుకుల కళాశాల, కెజిబివి మంచి ఫలితాలు సాధించాయి. ముఖ్యంగా ఎంజెపి బిసి గురుకుల కళాశాల సీనియర్ ఇంటర్ లో శత శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కెబిబి రావు తెలిపారు. ఎంపిసి 47, బైపిసి 30, సిఇసి 14మంది పరీక్ష కు హాజరవ్వగా మొత్తం 91మంది ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో వి. కీర్తన 982మార్కులు, బైపిసిలో బండి శాంతి 980, ఎం.హాసిని 980, ఎ.కీర్తన 968 మార్కులు సాధించారు. ఇదే కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో 45మందికి 45మంది ఉత్తీర్ణులయ్యారు. బైపిసి లో 38మందికి 37, సిఇసి 17మందికి 15మంది, ఎంఇసి ఏడుగురికి ఆరుగురు పాసయ్యారు. కెజిబివిలో సీనియర్ ఇంటర్‌లో 95శాతం, జూనియర్ ఇంటర్ లో 97శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు ప్రిన్సిపాల్ బి.ఉమా తెలిపారు. వీరిలో సీనియర్ ఇంటర్ లో 20మందికి 19మంది పాస్, జూనియర్ ఇంటర్ లో 30కి 29మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంపిసి ఎస్. జయశ్రీ 962, ఆర్. చంద్రకళ 954, జి. శిరీష 951మార్కులు సాధించారు. సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 86.80శాతం, జూనియర్ ఇంటర్‌లో 56.74శాతం నమోదైనట్లు ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ తెలిపారు. వీరిలో సీనియర్ ఇంటర్‌లో ఎంపిసి కె.వెంకటలక్ష్మి 952, బైపిసి బి.లలిత 989 మార్కులు సాధించారు.

**ఇంటర్ ఫలితాల్లో కెజిబివి శత శాతం ఫలితాలు**

**మక్కువ** : మండలంలోని కస్తూరిబాగాంధీ విద్యాలయం ఇంటర్ ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాలయం ప్రత్యేకాధికారి నాగదుర్గ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 37 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా అంతా ఉత్తీర్ణులయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 35మంది హాజరవ్వగా 35 మందీ ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ ఫలితాల్లో ఆర్.శాంతకుమారి 973 మార్కులు, పద్మ 963 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం పరీక్షల్లో 440 మార్కులకు గాను జి.నందిని 425, జి.శైలజ 421 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు.

**ఇంటర్ ఉత్తీర్ణతలో గురుకులాలు ప్రతిభ**

**సీతంపేట** : స్థానిక ఐటిడిఎ పరిధిలోని గురుకుల కళాశాలల్లో చదువుతున్న బాల బాలికలు శనివారం విడుదల చేసిన ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించారు. మల్లి ప్రతిభా కళాశాల, పెద్దమడి బాలుర గురుకుల కళాశాల, సీతంపేట బాలుర, బాలికల గురుకుల కళాశాలల్లో మొదటి సంవత్సరం 496 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 435 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా సెకండ్ ఇంటర్‌లో ఈ నాలుగు కళాశాలలకు సంబంధించి 463 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 432 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఐటిడిఎ పిఒ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎపిఒ చినబాబు, డిడి అన్నదొర, ఎటిడబ్ల్యుఒ మంగవేణి, డిప్యూటీ డిఇఒ రవిప్రసన్నకుమార్ అభినందించారు.

**94శాతం ఉత్తీర్ణత సాధించిన అల్లూరి సీతారామరాజు ఒకేషనల్ జూనియర్ కళాశాల**

సీతంపేటలో గల అల్లూరి సీతారామరాజు ఒకేషనల్ జూనియర్ కాలేజీ ఈ విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో 94శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మంచి పేరు సంపాదించుకుంది. 108 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 102 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ గోవిందరాజులు తెలిపారు.

**పాలకొండ** : స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులు 82. 81శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 192 మంది విద్యార్థులకు గాను ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం 230 మంది విద్యార్థులకు గాను 150 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సెకెండ్ ఇంటర్ బైపిసిలో ఎస్.రాణికి 931 మార్కులు వచ్చి కళాశాల టాపర్‌గా నిలిచారు. అలాగే ఒకేషనల్ విభాగంలో ఎస్.గమ్యం 928 మార్కులు కళాశాల టాపర్‌గా నిలిచారు. అలాగే ఎంపిసి ఫస్ట్ ఇయర్‌లో డి.ఉజ్వల 434 మార్కులు సాధించారు. ఒకేషనల్ విభాగంలో ఎస్ఎస్ కుమార్ 481 మార్కులు సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ హరగోపాల్, సిబ్బంది అభినందించారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాణించిన ఫలితాలు**

**సీతానగరం** : మండలంలోని జోగింపేట ప్రతిభ గిరిజన గురుకుల కళాశాలను సెకండియర్ 43 మంది, ఫస్ట్ ఇయర్ 36 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరంతా ఉత్తీర్ణులయ్యారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం విద్యార్థులు 129 మందికి 113 మంది, ఫస్ట్ ఇయర్ 107 మందికి వందమంది విద్యార్థులు ఉత్తీర్ణ శాతం సాధించినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ నాయుడు తెలిపారు.

**ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్‌కాలేజీ**

**సాలూరురూరల్** : ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం 326 మంది విద్యార్థులకు 190 మంది, సెకెండ్ ఇయర్‌కు 277 మందికి 216 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ ఎ.సత్యవతి తెలిపారు. అలాగే మండలంలోని పురోహితునివలసలో ఆదర్శ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న 56మంది విద్యార్థులకు 41 మంది, ద్వితీయ సంవత్సరం 27 మందికి 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే పట్టణానికి చెందిన సత్యసాయి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపిసి చదువుతున్న కొల్లి శ్రావ్య 966 మార్కులు, బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిహెచ్ కార్తికేయకు 979 మార్కులతో పట్టణంలో అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కొల్లి స్వాములు తెలిపారు. విద్యార్థులను రాష్ట్రమంత్రి జి.సంధ్యారాణి అభినందించారు.

**కాలేజీ టాపర్ ర్యూపీ**

**వీరఘట్టం** : ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కొత్తవలస ర్యూపీ ద్వితీయ ఎంపిసిలో 971మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపల్ డిజిఎస్‌వి త్రినాధ తెలిపారు. ద్వితీయ సంవత్సరం 98మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 91 మంది ఉత్తీర్ణులయ్యారని, ప్రథమ సంవత్సరం 151మందికి గానూ 120 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

# శ్రీ సత్య సాయి జూనియర్ కాలేజీ విజయభేరి

ప్రజాశక్తి - పాలకొండ

శ్రీసత్య సాయి జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో విజయభేరి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి విద్యార్థి కె.గుణశ్రీ 988 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. అలాగే ప్రథమ ఇంటర్‌లో ఎంపిసి చెందిన ఎస్.అక్షయ 464 మార్కులు సాధించాడు. 11 మంది విద్యార్థులకు 460 మార్కులు పైబడి వచ్చాయి. ఈ మేరకు విద్యార్థులకు కళాశాల అకాడమిక్ అడ్వైజర్ బి.లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ డి.వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపల్ బి.ప్రకాశరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు సిబ్బంది అభినందనలు తెలిపారు

గుణశ్రీకి మిఠాయి తినిపిస్తున్న సత్యసాయి కాలేజీ కరస్పాండెంట్ వెంకటరమణ

# పోలీసు సర్కిల్ కార్యాలయం తరలింపు

ప్రజాశక్తి-లక్కవరపుకోట

ఎన్. కోటలోని పోలీసు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఎల్.కోట మండల కేంద్రానికి తరలించారు. మండల కేంద్రం లోని సచివాలయంపై అంతస్తు భవనంలో శనివారం ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జామి, వేపాడ, మండల ప్రజలకు అందుబాటు లో ఉండే విధంగా ఇక్కడ ప్రారంభించినట్లు తెలిపారు.

సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

ఇప్పటివరకు ఎస్.కోటలో ఉన్న కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారన్నారు. సిఐ ఎల్.అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సర్కిల్‌లో ఉన్న ప్రజల సహాయ సహకారాలతో శాంతిని భద్రతలు పరిరక్షిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు సిహెచ్ నవీన్ పడాల్, వీర జనార్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025



# స్త్రీనిధి రుణం తగ్గింపునకు యోచన

## సెర్ప్ అడిషనల్ సిఇఒ

ప్రజాశక్తి - పాచిపెంట

ప్రస్తుతం స్త్రీ నిధి పథకంలో తీసుకొన్న రుణాలకు రూ.0.90 శాతం వడ్డీ పడగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఎక్కువ మంది సభ్యులు స్త్రీ నిధి పథకంలో అప్పులు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలు సభ్యులు పొదుపు నుంచి కూడా అప్పులు తీసుకొని, సంఘం ఆదాయం పెంచాలని సెర్ప్ అదనపు సిఇఒ కె.శ్రీరాములునాయుడు సూచించారు. మండలంలోని అమ్మవలసలో డిఆర్‌డిఎ పీడీ సుధారాణితో శనివారం పర్యటించారు. వార్షిక అప్పులు, జీవనోపాదులు ప్రణాళికలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందన్నారు. రాష్ట్రంలో 1.50 వేల మంది ఎన్యూమీటర్ లను నియమించి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గంగమ్మ గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఒక గ్రూపుగా ఏర్పడి మెరుగైన ఆదాయం వచ్చే పద్ధతులు నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చేయాలని సూచించారు. గతంలో తీసుకొన్న అప్పులు ఏ జీవనోపాధి కోసం వినియోగించారని సభ్యులను ప్రశ్నించగా, అదే గ్రామానికి చెందిన లక్ష్మీ గణపతి సంఘానికి చెందిన రౌతు లక్ష్మి గతంలో బ్యాంక్ లింకేజ్ రుణం రూ. 70 వేలు తీసుకున్నామని, రోజుకు 10 లీటర్ల పాలు అమ్మగా, నెలకు రూ.12 వేలు ఆదాయం వస్తుందని సిఇఒకు తెలిపారు. సర్వే చేస్తున్న ఎన్యూమినేటర్ జట్ల పార్వతి మాట్లాడుతూ సభ్యులకు సర్వే ఏ విధంగా చేస్తున్నావని, ఒక సభ్యురాలి ఆదాయం ఏవిధంగా లెక్కిస్తున్నారని ప్రశ్నించగా, ప్రస్తుతం వస్తున్నా ఆదాయంలో ఖర్చులు పోనీ వచ్చిన మొత్తాన్ని ఆదాయంగా లెక్కిస్తున్నామని తెలుపగా, అదనపు సిఇఒ సంతృప్తి చెందారు. అలాగే మహిళా సంఘాలు సభ్యులు తప్పనిసరిగా ప్రతి నెలా సమావేశాల పెట్టుకోవాలని, ఈ ఏడాది నుండి ప్రతి సంఘం ఒక సమావేశం స్థలం నిర్ణయించుకొని, జియో ఫినిషింగ్ చేయాలని, ఇకపై ప్రతి సంఘం ఆ స్థలానికి వెళ్లి సమావేశం పెట్టుకుంటేనే సమావేశం

మహిళా సంఘ సభ్యులతో మాట్లాడుతున్న సెర్ప్ ఎసిఇఒ శ్రీరాములునాయుడు

పెట్టినట్లు అవుతుందని తెలిపారు. పాడేరు, విశాఖ జిల్లాలో పర్యటించానని, అమ్మవలసలో ఎన్యూమీటర్లకు ఈ సర్వేపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. సమా వేశంలో ఇన్‌ఛార్జి ఎసి శివున్నాయుడు, సిసిలు పి.రామకృష్ణారావు, కె.భాస్కరరావు పాల్గొన్నారు.

**మక్కువ :** మండలంలోని చెముడులో జరుగుతున్న సర్ఫ్ సర్వేను రాష్ట్ర సర్ఫ్ అదనపు సిఇఒ కె.శ్రీరాములు నాయుడు, డిఆర్‌డిఎ పిడి సుధారాణి పరిశీలించారు. ఎన్యూమనేటర్ లను సర్వే ఏ విధంగా చేస్తున్నారని, ఒక సభ్యురాలి ఆదాయం ఏవిధంగా లెక్కిస్తున్నారని ప్రశ్నించగా, ప్రస్తుతం వస్తున్నా ఆదాయంలో ఖర్చులు పోనీ వచ్చిన మొత్తాన్ని ఆదాయంగా లెక్కిస్తున్నామని తెలపగా ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. అలాగే మహిళా సంఘాలు సభ్యులు తప్పనిసరిగా ప్రతి నెలా సమావేశాల పెట్టుకోవాలన్నారు. ఇకపై ప్రతి సంఘం ఆ స్థలానికి వెళ్లి సమావేశం పెట్టుకుంటేనే సమావేశం పెట్టినట్లు అవుతుందని తెలిపారు.

# ఎస్‌సి యువతకు స్వయం ఉపాధి పథకాలు

ప్రజాశక్తి - పార్వతీపురం

జిల్లాలో షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక 2025-26 కింద ఎస్‌సి యువతకు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు కోరుతున్నట్టు కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలో 20,692 మంది ఎస్‌సి నిరుద్యోగ యువతీ యువకులకు రూ.862.69 కోట్లతో స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు. రూ.2.50 లక్షల నుంచి రూ.20 లక్షల విలువగల 32 రకాల వివిధ స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో 266 యూనిట్లను రూ.11.03 కోట్ల విలువతో ఏర్పాటు చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో సబ్సిడీ రూ.4.34 కోట్లు, బ్యాంకు రుణాలు రూ.6.14 కోట్లు, లబ్దిదారుని వాటా రూ.55.14 లక్షలు ఉంటుందని వివరించారు. ఈ పథకాలు పొందేందుకు ఆసక్తి గల ఔత్సాహిక షెడ్యూల్డు కులాల నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తులను ఈనెల 14 నుంచి https://apobmms.apcfss.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని కోరారు. దరఖాస్తు ఆన్లైన్‌లో చేసుకోవడానికి మే 10 వరకు గడువు ఉందని ఆయన చెప్పారు. వివరాలకు కార్యనిర్వాహక షెడ్యూల్డు కులాల సేవా సహకార సంస్థ కార్యనిర్వహక సంచాలకులు (ఫోన్ నెంబరు : 965260 0967, 9642460838, 984990 5958), సంబంధిత ఎంపిడిఒ/ మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

ఎంఇఒకు వినతిని అందజేస్తున్న గౌడవీధి గ్రామస్తులు

# పాఠశాలను విలీనం చేయొద్దని ఎంఇఒకు వినతి

ప్రజాశక్తి - కురుపాం

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలో గల 3,4,5 తరగతులను కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేయొద్దని మండల కేంద్రంలో గల గౌడువీధిలోని ప్రాథమిక పాఠశాల చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఇఒ ఎన్.సత్యనారాయణకు శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు జి.మనోజ్, జి.ప్రకాష్, మజ్జి మాట్లాడుతూ తమ వీధికి దగ్గర ఉన్న పాఠశాలకు తప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మా పిల్లలను పంపించమన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే ప్రధాన రహదారిని దాటుకొని వెళ్లాలని, నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు దాటేటప్పుడు ఏ క్షణాన ఎటువంటి ప్రమాదం జరగవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు.కూలి పని చేస్తూ జీవనం సాగించే తాము ప్రతిరోజు పిల్లల్ని బడికి తీసుకెళ్లలేమన్నారు. కావున ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి మా వీధికి దగ్గర ఉన్న పాఠశాల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 3,4,5 తరగతుల విలీనం చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నడిమికెల్లలో వైద్య శిబిరం

**వీరఘట్టం :** మండలంలోని నడిమికెల్లలో శనివారం స్థానిక వైద్యాధికారి బి.ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, చిన్నారులు, మధుమేహ, రక్తపోటు,తదితర రకాలైన రోగులకు ప్రత్యేక వైద్య తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# గోమరణాలపై వైసిపి అసత్య ప్రచారం

ప్రజాశక్తి -సాలూరురూరల్

తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో గో మరణాలపై వైసిపి తప్పుడు ప్రచారం చేస్తుందని, మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తుందని, దీన్ని ఎవరూ నమ్మొద్దని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి జి.సంధ్యా రాణి తెలిపారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. టిటిడిలో జరిగే కార్యక్రమాలపై వైసిపి తప్పుడు ప్రచారాలు చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తూ పబ్బం గడుపుకుంటుందని, దీన్ని ఎవరూ నమ్మొద్దని అన్నారు. వైసీపీ అధికారంలో ఉండేటప్పుడు టిటిడిని ఏ విధంగా భ్రష్టు పట్టించారు. దర్శన టికెట్లు ఎలా అమ్ముకున్నారో, లడ్డూలు కూడా కల్తీని ప్రోత్సహించి ఇతరులపై ఎలా నెట్టారన్న అందరికీ తెలిసునని అన్నారు. కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టిటిడిపై వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నార న్నారు. మత విద్వేషాలు రెచ్చ గొడుతూ, టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నావారిపై చట్టపరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఎం.సూర్యనారా యణ, మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు ఆమదాల పరమేష్, నిమ్మాది తిరుపతిరావు ఉన్నారు.

# ఎపిడిపై చర్యలు తీసుకోవాలి

## ఐటిడిఎ నిధులపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

## కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - పార్వతీపురం

స్థానిక ఐటిడిఎ పరిధిలో గిరివెలుగులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎపిడి సత్యంనాయుడుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ నాయకులు వి.దాలి నాయుడు, గేదెల రామకష్ణ, తీళ్ళ గౌరీ శంకరరావు, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, సిపిఎం కొమరాడ మండల కార్యదర్శి కొల్లి సాంబమూర్తి, సీపీఐ ఎం.ఎల్. లిబరేషన్స్ జిల్లా కమిటీ సభ్యులు పి.సంగం, గిరిజన సంఘం మండల నాయకులు దాసరి చంటి వైకెఎం కాలనీలో గల జిల్లా గిరిజన మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో వృథాగా పడి ఉన్న చిరుధాన్యాల తయారీ మిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం అవతరించిన ఐటిడిఎలో ఉన్న గిరి వెలుగు అంతా అవినీతిమయమైందని ఆరోపించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పలు రకాల యంత్రాలను కొనుగోలు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురాకుండా ఇలా వృథాగా పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల సొమ్ము ఇలా కొంతమంది అధికారుల చేతుల్లో వృథా అవుతోందని ఆరోపించారు. యంత్రాల వృథాపై పలుమార్లు ఐటిడిఎ పిఒకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇక ధాన్యం కొనుగోలు కమిషన్ నిధులలో అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వన్ ధన్ వికాస్ కేంద్రాల పేరుతో జరిగిన అవినీతి అక్రమాల పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. గిరి వెలుగు ఎపిడిగా ఉన్న వ్యక్తిపై పలు ఆరోపణలు వెలుగు చూసినప్పటికీ, అదే వ్యక్తికి డిఆర్‌డిఎ పీడీగా బాధ్యతలు ఇవ్వడం కొసమెరుపు అన్నారు. ఇది ఉన్నతాధికారుల పరిపాలనకు నిలువుటద్దమని ఎద్దేవా చేశారు. తక్షణమే ఐటిడిఎ గిరి వెలుగుపై వచ్చిన ఆరోపణల పట్ల సమగ్ర దర్యాప్తు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులుగా రామకృష్ణ

**పార్వతీపురం రూరల్ :** పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బొత్స రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన ఏపీ ఎన్జీవో అధ్యక్షులు జివిఆర్ కిషోర్, ఎపిజిఎ కార్యదర్శి ఎం.సింహాచలం ప్రకటించారు. వీరి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో జరిగిన సమావేశంలో కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శిగా శెట్టి రామకృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బి.కోటేశ్వరరావు, ఆర్గనై జింగ్ కార్యదర్శిగా జి.మధుసూదన్ పట్నాయక్, కోశాధికారిగా పి.అజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా యు.వెంకటనాయుడు, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఎం.జగన్‌మోహన్‌రావు వ్యవహరిస్తారని ప్రకటించారు.

## గ్రామదేవత పండగను విజయవంతం చేద్దాం

**పార్వతీపురం రూరల్ :** త్వరలో నిర్వహించనున్న పార్వతీపురం గ్రామ దేవత ఇప్పలపోలమ్మ పండుగను అంతా కలసికట్టుగా నిర్వహించి విజయవంతం చేద్దామని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో గ్రామ దేవత ఉత్సవ కమిటీ సభ్యులు పండగ విషయాన్ని ఎమ్మెల్యేకు తెలియజేసి ఆయన సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందెన్నడూ ఎవ్వరూ చేయని విధంగా ఈ పండుగను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఆ తల్లి ఆశీస్సులు అందరికీ ఉంటాయని, ఇదే స్ఫూర్తితో పండుగను జరిపించేందుకు తాను ముందు నిలబడతానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయమే మేలు

ప్రజాశక్తి - వీరఘట్టం

ప్రకతి వ్యవసాయం సాగు చేయడం వల్ల భూసారం అభివృద్ధితో పాటు పంట దిగుబడి కూడా వస్తుందని మండల మహిళా అధ్యక్షులు కె.లలితకుమారి, ఎంఎం యాంకర్ మారుతి సింహాచలం రైతులకు సూచించారు. మండలంలోని కంబరలో రైతులతో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. 2025-26 ఖరీఫ్‌కు సంబంధించిన యాక్షన్ ప్లాన్, పిఎండిఎస్ నవధాన్యాల గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం సాగు చేసి లాభదాయకం పొందాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసయ అనేక సంక్షేమం పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. వాటిని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం మండల మహిళా అధ్యక్షులు లలిత కుమారికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎపిసిఎన్‌ఎఫ్ సిబ్బంది, విఒఎలు, విఒఒ, రైతులు పాల్గొన్నారు.

## 14న అంబేద్కర్ జయంతి సభ

ప్రజాశక్తి - పార్వతీపురం

ఈ నెల 14 న స్థానిక గిరిజన సామాజిక భవనంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సభను గిరిజన సంక్షేమ సంఘం, జన విజ్ఞాన వేదిక, సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యాన నిర్వహిస్తున్నట్లు నాయకులు పాలక రంజిత్ కుమార్ తెలిపారు. ఈసభలో జెవివి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని సభ ను విజయవంతం చేయాలని రంజిత్ కుమార్ కోరారు.

## పలు పాఠశాలల్లో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి రమజ్యోతి శనివారం పరిశీలించారు. లచ్చయ్యపేటలోని ఎంపిపి పాఠశాల, చిన్నభోగిలిలో ఎంపిపిఎస్, బూర్జ జెడ్‌పి హైస్కూల్‌ను ఆమె తనిఖీ చేశారు. అవుట్ అఫ్ స్కూల్ చిల్డ్రన్ (ఒఎస్‌సి)ను వెంటనే స్కూల్‌లో చేర్పించాలని గతంలో ఆదేశాలు అందజేశామన్నారు. అయితే ఒఎస్‌సి పిల్లలు పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరైందీ, లేనిదీ అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆ విద్యార్థులతో కలిసి మాట్లాడారు. డిఇఒ వెంట ఎంఇఒలు సూరిదేముడు, ఎం.వెంకటరమణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మక్కువ

మండలంలోని ములక్కాయవలస ఆదర్శ కళాశాలలో శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం బైపిసి చదువుతున్న వి.జ్ఞానేశ్వరి అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచిననట్లు ప్రిన్సిపల్ స్వర్ణలత తెలిపారు. 980 మార్కులు సాధించిన జ్ఞానేశ్వరిని ఆమె అభినందించారు. ప్రస్తుతం కళాశాలలో కూడా ఆమె టాపర్ కావడం మరో విశేషమని ఆమె అన్నారు.



## జిల్లా స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం సిటీ క్లబ్ ఆవరణలో జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభమయ్యింది. ఐదు విభాగాల్లో ఛాంపియన్‌షిప్ పోటీలను సిటీక్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. అండర్ 12,16, 30 ప్లస్, 40ప్లస్, 50 ప్లస్ విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. అరవై మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ తరహా పోటీలను త్వరలో మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు రామారావు తెలిపారు. ప్రధానంగా పిల్లలకు టెన్నిస్ క్రీడ పట్ల ఆసక్తి పెంచేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని , వెటరన్ క్రీడాకారులు సైతం అధిక స్యలో ఈ పోటీల్లో పాల్గోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను ఒకప్పుడు సిటీ క్లబ్ నిర్వహించిందని. ఎందరో అంతర్జాతీయ ఆటగాళ్లు సిటిక్లాబ్ లో ఆడారని ఈ సందర్భంగా నిర్వాహకులు రంగబాబు అన్నారు. ఆ ఖ్యాతిని కొనసాగిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు టెన్నిస్ నేర్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని నిర్వాహకులు వైభవ్ తెలిపారు. రెండు రోజులపాటు ఛాంపియన్ షిప్ 2025 టెన్నిస్ పోటీలను నిర్వహిస్తామని, ఆదివారం ఫైనల్స్ ఉంటాయని చెప్పారు. టెన్నిస్ జాతీయ స్థాయి క్రీడాకారులు సన్యాసిరాజు, కోచ్ గౌరీశంకర్, నిర్వాహకులు సాత్విక్,కౌశిక్, సీనియర్ ప్లేయర్స్ ఈ పోటీలను ప్రారంభించారు.

## పోషక వంటకాలపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి-రేగిడి

మండలంలోని ఉణుకూరు సంకిలి, రేగిడి, బూరాడ ఐసిడిఎస్ సెక్టార్ పరిధి గ్రామాల్లో అంగన్వాడీ సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో పోషక వంటకాల పై ప్రదర్శనలు , ర్యాలీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాలతో కూడిన వంటకాలు భుజిస్తే రక్తహీనత లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. బాలింతలు, కౌమార బాలికలు సంరక్షణ లతో గ్రూప్‌ల వారీగా అంగన్వాడీ సూపర్వైజర్లు జానకి, సుజాత,అమ్మనమ్మ చేపడుతున్నారు. పోరాం గ్రామంలో అంగన్వాడి సత్యవతి అవగాహన కల్పించారు.